TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్ : హైదరాబాద్    సంపుటి :01    సంచిక : 126    ఆదివారం 29-12-2024    పేజీలు :05    వేల :05/-

# అతివేగంతో ఇద్దరి యువకులు బలి



**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** హైదరాబాద్‌లోని మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ప్రమాదంలో ఇద్దరు సాఫ్ట్ వేర్ ఇంజినీర్లు మృత్యు వాత పడ్డారు. బైక్ అతివేగంగా నడప డమే ఈ ఘటనకు కారణమని పోలీసులు అనుమాని స్తున్నారు. బోరబండకు చెందిన ఆకాంక్ష్, రఘుబాబు,అనే ఇద్దరు యువకులు అర్ధరాత్రి సమయంలో బోరబండ నుంచి మాదాపూర్, వెళ్లే క్రమంలో పర్వత్ నగర్ చౌరస్తా సమీపంలో వీరి బుల్లెట్ బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. బైక్ నడిపిన యువ కుడు మద్యం మత్తులో ఉన్నాడని పోలీసులు అనుమాని స్తున్నారు. మృతదేహాలను పోస్టు మార్టం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణ కోసం గళం విప్పి గజ్జె కడుతాం

## - వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనలో మద్దతుగా పాల్గొంటాం



**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** హైదరాబాద్‌లో బహుజన యుద్ధనౌక ఏపూరి సోమన్న అధ్యక్షతన కళానేతల సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ గారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా గాయని విమలక్క,మధుప్రియ, నల్లగొండ గద్దర్, దరువు అంజన్న ,వరంగల్ శ్రీనన్న, రేలారే గంగ, మిట్టపల్లి సురేందర్, క్రాంతి దళ్ పృథ్వీరాజ్ యాదవ్, మానుకోట ప్రసాద్, మద్దెల సందీప్,పాటమ్మ రాంబాబు, దరువు ఎల్లన్న , నలిగంటి శరత్, రేలారే ప్రసాద్ , ఐలయ్య, యాకన్నలతో పాటు ప్రముఖ కళానేతలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే ఏ కులానికి అన్యాయం జరగదు,జనాభా ప్రాతిపదికన ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్లు లభించి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ పోరాటం న్యాయమైంది కనుకనే సమాజం మొత్తం మద్దతు ఇచ్చిందని అన్నారు.కానీ మాలలు తమకున్న రాజకీయ పలుకుబడితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి నేడు బలంగా ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆ అడ్డంకులను ఎదుర్కోవడానికి వెయ్యి గొంతులు - లక్ష డప్పులతో మండే మాదిగల గుండె చప్పుళ్ళను వినిపించడానికి శ్రీకారం చుట్టామని అన్నారు.మరొక్కసారి అన్ని సామాజిక వర్గాలలో ఉన్న కళా నేతలంతా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలబడాలని అన్నారు.ఫిబ్రవరి 3 న జరుగు వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంలో కళానేతలు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ న్యాయం కాబట్టే మొదటి నుండి ఎమ్మార్పీఎస్ కు మద్దతు తెలుపుతున్నామని అన్నారు.తెలంగాణ ఉద్యమా న్ని విజయవంతం చేయడానికి ఎంతటి బలమైన పాత్రని కళానేతలు పోషించారో అదే విధంగా ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విజయానికి చేర్చడానికి కూడా అదే పాత్రను పోషిస్తామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరొక్కసారి గజ్జె కట్టి గళం విప్పి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం నూతన పాటలను రూపొందించి ప్రజల్ని మరింత చైతన్యం చేస్తామని అన్నారు.అందులో భాగంగా వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులంతా పాల్గొంటామని తెలిపారు.


## సంక్రాంతి తరువాత షెడ్యూల్

# ఫిబ్రవరిలో తెలంగాణ పంచాయతీ ఎన్నికలు




**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ సంక్రాంతి తరువాత వెలువడే అవకాశం ఉంది. మొత్తం మూడు విడతల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. కాగా పంచాయతీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారానే జరగనున్నాయి.రాష్ట్ర వ్యాప్తంగా 12,815 గ్రామ పంచాయతీలు, 1.14లక్షల వార్డు సభ్యుల స్థానాలకు వచ్చే ఏడాది ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. పంచాయతీ ఎన్నికల తర్వాత ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు, ఆ తర్వాత మున్సిపల్, నగర పాలక సంస్థల ఎన్నికలను వరుసగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందిస్తోంది. ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఉన్న సానుకూలతను సొమ్ము చేసుకుని పంచాయతీ ఎన్నికలలో జయకేతనం ఎగురవేయాలన్న కృత నిశ్చయంతో కాంగ్రెస్ సర్కార్ ఉంది. ఇప్పటికే పంచాయతీరాజ్ చట్ట సవరణకు అవసరమైన ప్రక్రియను పూ ర్తి చేసిన ప్రభుత్వం ఈ ఎన్నికల్లో సత్తా చాటేందుకు భారీ ప్రణాళిక రూపిందించింది.ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి కులగణనకు సంబంధించి పూర్తి నివేదిక అందింది. ఈ నేపథ్యంలోనే ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నది. అదే విధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా ఇందుకు సంబంధించిన ఏర్పాట్లకు సమాయత్త మౌతోంది. ఈ సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీతో సర్పంచు ల పదవీ కాలం ముగియగా, జూలై 3వ తేదీన ఎం పిటిసి, జడ్పిటిసి సభ్యుల పదవీ కాలం ముగిసింది.దీంతో అప్పటి నుంచీ స్థానిక ప్రజాప్రతి నిధుల స్థానంలో ప్రత్యేక అధికా రుల పాలన కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కు అవసరమైన ఏర్పాట్లను ఎన్నికల సంఘం చేప డుతోంది. జనవరి 14వ తేదీన ఎన్నికల షెడ్యూల ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి మండలానికి కనీసం ఐదు ఎంపిటిసి స్థానాలు ఉండేలా అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

# సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** రాష్ట్రంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరపై 400 రూపాయల బోనస్ ఇచ్చి కంది రైతులను ఆదుకోవాలని కోరారు.ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు.రాష్ట్రంలో సుమారు 6 లక్షల ఎకరాల్లో 2.5లక్షల మెట్రిక్ టన్నుల కందులు ఉత్పత్తి అయ్యే అవకాశం ఉందని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో, వరంగల్ రైతు డిక్లరేషన్‌లో భాగంగా కందులకు మద్దతు ధరతో పాటు అదనంగా 400 రూపాయల బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చి రైతులను నమ్మించారని అన్నారు. కానీ ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం కందుల కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా బహిరంగ మార్కెట్‌లో రైతులు కనీస మద్దతు ధర పొందే అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.కందులకు మద్దతు ధర 7,550 ఉంది కానీ బహిరంగ మార్కెట్‌లో 6500 నుంచి 6800 మించి క్వింటాలుకు చెల్లింపు జరగడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. ప్రతి క్వింటాలు పైన మద్దతు ధరతో పోలిస్తే రైతులు 800 రూపాయలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే రైతులు మరింత నష్టపోయే అవకాశం ఉన్నట్టు కనిపిస్తున్నదని అన్నారు.కాబట్టి వెంటనే ప్రభుత్వం కంది రైతుల పట్ల నిర్లక్ష్యం వీడి.. వారి గోస తీర్చడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కంది కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరారు. అలాగే రైతులకు మద్దతు ధర అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా వరంగల్ రైతు డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం మద్దతు ధరపై 400 రూపాయల బోనస్ కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.



## నితీష్ కుమార్ ఫ్యూచర్ కెప్టెన్ : కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్ (మన వెలుగు) డిసెంబర్ 28 : బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో తెలుగు కుర్రాడు నితీష్ కుమార్ రెడ్డి అద్భుతం సృష్టించాడు. తన అంతర్జాతీయ టెస్ట్ కెరీర్ లో తొలి సెంచరీ నమోదు చేసి తెలుగోడి సత్తా చాటాడు. ఆస్ట్రేలియాతో ఈ బోర్డర్ గవాస్కర్ సిరీస్ తొలి టెస్ట్ తో ఆరంగేట్రం చేసిన 21 ఏళ్ల నితీష్ కుమార్ రెడ్డి మెల్ బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో బాక్సింగ్ డే టెస్ట్ లో 171 బంతుల్లో 9 ఫోర్లు, ఒక సిక్స్ తో సెంచరీ మైలు రాయిని చేరుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ, యశస్వీ జైస్వాల్ తరువాత సెంచరీ చేసిన మూడో భారతీయ బ్యాటర్ గా నితీష్ కుమార్ రెడ్డి నిలిచాడు. దీంతో నితిష్ ఘన విజయం పై రాజకీయ ప్రముఖులు సైతం ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ ప్రశంసలు కురిపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో భారత్ తరపున సెంచరీ చేసిన నితిష్ కుమార్ రెడ్డిని కేటీఆర్ అభినందించారు.

# సోన్ పోలీస్ స్టేషన్లో రికార్డులు పరిశీలించిన సీఐ

**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 28 :** కేంద్రంలోని సోన్ మండల పోలీస్ స్టేషన్ లో శనివారం సీఐ కె నవీన్ కుమార్ రికార్డులను పరిశీలించారు. ప్రతి నెలా ఒకసారి ఈ స్టేషన్ విజిట్ చేయడం జరిగిందని ఆయన చెప్పారు. రికార్డుల పరిశీలనలో భాగంగా, కేసుల వివరాలను పోలీస్ సిబ్బందితో మాట్లాడి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎలాంటి సంఘటనలు జరగకుండా సక్రమంగా విధులు నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ షేక్ అహ్మద్ మరియు సోన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. సీఐ జాగ్రత్తగా విధులను నిర్వహించడంలో ఎలాంటి లోపాలు లేకుండా ఉండాలని స్పష్టంచేశారు.



# జూనియర్ కాలేజ్ చింతల్ గెట్ టుగెదర్ కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** చింతల్‌లోని భాగ్యరథి జూనియర్ కాలేజ్ 2024-2025 బ్యాచ్ 1వ మరియు 2వ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యం లో ఎన్ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్, గాంధీనగర్‌లో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ శ్రీ వెంకట్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై, విద్యార్థులకు జీవిత లక్ష్యాలు, కెరీర్ సాధన, విజయవంతమైన జీవితాన్ని నిర్మించుకోవ దానికి సరైన మార్గదర్శకత్వం అందించారు. ఇతర డైరెక్టర్లు విద్యార్థులకు పలు మేధోభరితమైన వ్యక్తుల విజయ గాథలను వివరించి ప్రేరణ నిచ్చారు. ముఖ్య అతిథులుగా శ్రీ నల్ల జై శంకర్ గౌడ్, శ్రీ రమేష్ బాబు, శ్రీ రామకృష్ణ, మరియు శ్రీ గోవింద రెడ్డి హాజరై విద్యార్థులు, సిబ్బందిని ప్రోత్సహిస్తూ స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేశారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన టాపర్లను ప్రత్యేకంగా సత్కరించి, వారి తల్లి దండ్రులను గౌరవించారు. ప్రతిష్ఠాత్మక ప్రోత్సాహకాలు : రాబోయే నీట్ 2025-2026 పరీక్షలో 5000 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 25,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. 1వ సంవత్సరం మరియు 2వ సంవత్సరం ఫలితాల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు ఫీజు మాఫీ చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధ్యాహ్న భోజనం తర్వాత సాయంత్రం వరకు ఈ కార్యక్రమం సందడిగా కొనసాగింది. ఈ కార్యక్రమం విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపి, వారి విజయానికి దారితీసేలా మారిందని అందరూ అభినందించారు.




# దరువు అంజన్నకు ఘన సత్కారం




- విశ్వకర్మ హక్కుల సాధనకై ఉద్యమిస్తా
- దరువు అంజన్న
- విశ్వకర్మ కుటుంబంలో జన్మించిన దరువు అంజన్న మా జాతి రత్నం
- విశ్వకర్మ సంఘాలన్నీ ఐక్యం కావాలి
- మురళివిశ్వనాధులు రమేష్

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించి, ఉద్యమాన్ని ఉద్రుతలూగించిన ఘనత మా విశ్వకర్మ జాతిరత్నం దరువు అంజన్నకు దక్కుతుందని అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం అన్నారు, అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉద్యమ కారుడు దరువు అంజన్నను ఘనంగా సత్కరించరు, ఈ సంద ర్భంగా కౌలె జగన్నాథం మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విశ్వ కర్మల హక్కుల సాధనకై ఎన్ని పోరాటాలు చేసినా విశ్వకర్మ బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఎన్ని ప్రభుత్వాలు మారినా విశ్వకర్మ జీవితాల్లో మార్పు రాలేదని వ్యక్తం చేశారు. సంఘ కోశాధికారి మురళి మాట్లాడుతూ ఈ కార్పొరేట్ ప్రపంచంలో విశ్వకర్మలు అణిచివేతకు గురయ్యారని ఇకనైనా వారి జీవితా ల్లో మార్పు రావాలని కోరుకుంటున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షులు విశ్వనాధుల రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విశ్వకర్మల మనుగడకై ముందుకు రావాలని కోరారు. ప్రజా ఉద్యమ కళాకారుడు దరువు అంజన్న మాట్లాడుతూ,10 ఏళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో విశ్వకర్మలకు చిల్లి గవ్వ కూడా దక్కలేదని, విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి మొండి చేయి చూపించారని దు య్యబట్టారు, ఇతర కులస్తులకు కుల సంఘ భవనాలు నిర్మించి ఉప్పల్ భగాయతులో విశ్వ కర్మలకు మాత్రం భవనం నిర్మించలేదని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అయినా విశ్వ కర్మ కార్పొరేషన్ కు చైర్మన్ ను నియమించి నిధులు కేటాయించి విశ్వకర్మలకు న్యాయం చేయాలని కోరారు. నేడు జరుగుతున్న పరిణామాలలో మార్పు రావాలంటే విశ్వకర్మ యువత ముందుకు వచ్చి పోరాడాలని విశ్వకర్మ యువకులకు పిలుపునిచ్చారు, మహాసభ మహిళా విభాగం నాయకురాలు మంజులా మాట్లాడుతూ నేటి ఉద్యమంలో మహిళల సైతం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భార తీయ విశ్వకర్మ మహాసభ జాతీయ నాయకులు, జిల్లాల నాయకులు పాల్గొన్నారు.


# వివిఎం బాక్స్ క్రికెట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని కూన కృష్ణా మహాలక్ష్మి నగర్, మెట్కాన్ గూడలో వివిఎం బాక్స్ క్రికెట్ ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్ అనంతరం అక్కడున్న యువకులతో మాట్లాడుతూ క్రీడల వల్ల యువకుల శరీరానికి వ్యాయామం జరుగుతుంది.. కాబట్టి ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చిరెడ్డి, నిర్వాహకులు వెంకటేష్, యాదయ్య మరియు ఈగ అంజనేయులు, శ్రీనివాస్,నాగరాజు, శ్రీధర్,రఘుపతి రెడ్డి, రాధాకృష్ణ, ధనిష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ ఏమైంది

- ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఏమైంది
- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 28 :** అధికారంలోకి వస్తే సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తా మన్న సీఎం రేవంత్ రెడ్డి హామీ ఏమైందని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ గారు ప్రశ్నించారు. నిర్మల్ ఆర్డీవో ఆఫీసు ఎదుట కొనసాగుతున్న దీక్ష శిబిరాన్ని శనివారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెప్తున్న సీఎం నాడు టెంట్ కింద హామీ ఇచ్చినప్పుడు రాష్ట్ర పరిస్థితి కనిపించలేదా అని ప్రశ్నించారు. న్యాయపరమైన సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం తీర్చేవరకు సమ్మె విరమించవద్దని, అప్పటి వరకు తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఉద్యోగులు ఎవరూ అధైర్య పడద్దని, తమ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఒకటి రెండు రోజుల్లో సీఎంతో , సంబంధిత మంత్రి వర్యులతో నేరుగా ఫోన్లో మాట్లాడుతానని తెలిపారు.

# రబీంద్రాలో చేర్యాల్ పేయింటింగ్ తరగతులు

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** సిద్దిపేట జిల్లా, రబింద్రా ఉన్నత పాఠశాలలో చేర్యాల్ పేయింటింగ్ తరగతులు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమం స్పిక్ మాక్ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్నది. దానాలకోట నాగేశ్వర్ మరియు సాయి కిరణ్ మూడు రోజుల పాటు ఈ ప్రత్యేక తరగతులు నిర్వహించి, విద్యార్థులకు వీరసామర్థ్యాన్ని అలవర్చి నారు. చేర్యాల్ పేయింటింగ్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన 400 సంవత్సరాల పాత కళగా, దీన్ని దేశవ్యాప్తంగా ప్రముఖులైన కళాకారులు శిక్షణ ఇవ్వడం ద్వారా పునరుజ్జీవితము చేస్తారు. ఈ కళను భారత ప్రభుత్వ హస్త కళల సంస్థ 1978లో గుర్తించింది. 30 మందికి పైగా విద్యార్థులు ఈ తరగతిలో పాల్గొనగా, పాఠశాల యాజమాన్యం శిక్షణ ఇచ్చిన కళాకారులను సన్మానించింది.



# సీఏ లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థి

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** బాసర గ్రామానికి చెందిన విష్ణు శ్రౌతి, తన జీవితంలో అసాధారణమైన విజయాన్ని సాధించాడు. తన కళలతో బోధించే విద్యాశాఖ దేవత అయిన సరస్వతీ మాత పుట్టిన ఊర్లో జన్మించిన విష్ణు, పదవ తరగతి తరువాత సీఏ కావాలని కలపాలనే లక్ష్యంతో విద్యాభ్యాసం ప్రారంభించా డు. మొదట, జూనియర్ కాలేజీలో సిపిటి కోర్స్‌తో అడుగుపెట్టిన విష్ణు, అక్కడ కోర్సు పూర్తి చేసి, టాపర్‌గా నిలిచాడు. అతను తరువాత బెంగళూరులో కోచింగ్ తీసుకొని, మొదటి ప్రయత్నంలోనే సీఏ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాడు. తర్వాత హైదరాబాద్ లో ఐపిసిసి కోర్స్ చేసి, ఆర్టికల్ షిప్ పూర్తిచేసి, కరోనా ప్రభావం తర్వాత కూడా కష్టపడి తన లక్ష్యాన్ని చేరుకున్నాడు. విష్ణు సాధించిన ఈ విజయం అతని పట్టుదల, కష్టపడే ఉత్సాహం, అప్రతిహత సంకల్పానికి అందే మంచి ఫలితం. తండ్రి బాసర శివాలయం పూజారి శ్రీపాద్ శ్రౌతి మరియు తల్లి ఉపాధ్యా యురాలు సీమాతాయిల సంతానం అయిన విష్ణు, ఈ విజయంతో తన కుటుంబం, గ్రామ ప్రజలతో పాటు స్నేహితుల నుండి అభినందనలు పొందాడు.




# చైనా సరిహద్దుల్లో ఛత్రపతి శివాజీ విగ్రహం

చైనా సరిహద్దుల్లో ఉన్న పాంగాంగ్ సరస్సు ఒడ్డున భారత సైన్యం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరించింది. శౌర్యపరాక్రమాలు, దూరదృష్టికి శివాజీ మహారాజ్ చిహ్నమని సైన్యాధికారులు తెలిపారు. 14,300 అడుగుల ఎత్తులో ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేసినట్లు సైన్యంలోని ఫైర్ అండ్ ఫ్యూరీ కోర్ వెల్లడించింది.



# వైన్స్ కళ్ళు దుకాణం ప్రారంభిస్తే మన ఊరు గతి ఏంది



**ముధోల్ (మనవెలుగు) డిసెంబర్ 28 :** తానూర్ మండలం ఝరి బి గ్రామం నా పేరు జంగిల్వాడు రాందాస్ ప్రైమరీ స్కూల్ చైర్మన్ కొందరు వ్యక్తులు వాళ్ళ స్వార్థం కోసం కళ్ళు వైన్స్ ప్రారంభిద్దామని అనుకుంటు న్నారు కావున గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఒకవేళ ఈ కళ్ళు దుకాణం వైన్స్ ప్రారంభిస్తే మన కుటుం బంకులకే హాని కలుగుతుంది కావున మనం ఎంతో కష్టపడి మన గ్రామంలో విద్యార్థిని విద్యార్థుల ఆలోచన ప్రకారం విద్యార్థులు వేరే దారిన మల్లుతున్నారనే ఉద్దేశంతో మన గ్రామంలోని మనమంతా కష్టపడి హైస్కూల్ ని అప్గ్రేడ్ చేసుకున్నాం. కానీ ఇప్పుడు మన గ్రామంలోని హైస్కూల్లో మాథ్స్ ఫిజిక్స్ ఇంగ్లీష్ టీచర్లు లేవు కావున వాళ్ల గురించి ఎవరు పట్టించుకోరు కానీ చెడు విషయాల గురించి తొందరగానే పట్టించుకుంటారు కావున గ్రామంలోని ప్రజలందరికి తెలియజేయునది ఏమనగా కళ్ళు దుకాణం వైన్స్ ప్రారంభం అయితే మన గ్రామంలో ఉన్నటువంటి విద్యార్థులు మహిళలు ఎలాంటి అనుభవాలు అనుభవిస్తారో ఒకసారి ఆలోచించండి. ఎందరో కల్లు తాగి వాళ్ళ కుటుంబాలకు దూరంగా అయిపోతున్నారు కావున ఒకసారి ఆలోచించండి. ఇప్పుడు మనం తాగుతున్నాం మన ఇంట్లో ఉన్న మహిళ కూడా తాగితే వాళ్లు కూడా బానిసలుగా మారిపోతారు కావున మన విద్యార్థులు కూడా మనల్ని చూసి వారు కూడా ప్రారంభిస్తారు కావున గ్రామ ప్రజలందరూ దయచేసి దీనికోసం ఎవరు కూడా పాటుపడ కండి ఎవరైనా వాళ్ళు అంటే దీనికి మేము ఒప్పుకోమని మనమందరం ఒకటే మన గ్రామం పదేళ్ల నుండి ఆదర్శ గ్రామం అని మన గ్రామాన్ని కొనియాడతారు. గ్రామ అభివృద్ధి కోసం ఏమైనా చేద్దామంటే గ్రామంలో కలిసికట్టు గా చేద్దాం కానీ ఇలాంటి చెడు వ్యసనాలకు బారిన పడే వైన్స్ కల్లు దుకాణం వద్దు అని నేను కోరుకుంటున్నాను. కావున ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామం ఈ పేరు లాగానే ఉండి మనం మన గ్రామాన్ని ఇంకా మంచిగా చేసుకుందా మని కోరుకుంటున్నాను.

# బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

## - నియోజకవర్గ ఇన్చార్జ్ బోస్లే నారాయణ్ పటేల్



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** మండలంలోని మచ్చాకల్ గ్రామం లో గోవింద్ పటేల్ తల్లి అనారోగ్యం తో మరణించారు అలాగే అదే గ్రామంలో సాయినాథ్ పటేల్ వారి తల్లి కుట అనారోగ్యం తో మరణించారు వారి ఇద్దరి కుటుంబ సభ్యులకు పరామ ర్శించిన బోస్లే నారాయణ్ రావు పటేల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముధోల్ నియోజకవర్గం .వారితో పాటు కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ చేంద్రే .ఎంఏ లతీఫ్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మైనారిటీ ఇన్చార్జి.మాజీ ఎంపీపీ చంద్రకాంత్, ఎంపీటీసీ ఆత్మ స్వరూప్.ముధోల్ మండలం అధ్యక్షులు, గంగారెడ్డి ముత్యం, గణేష్ .డిప్రసాద్ .శ్రీనివాస్ .షకీల్ ఖలీద్ పటేల్.అనీష్.చక్రధర్ పటేల్. వహీద్ దిగాంబర్ అమీర్ ఖాన్ అమృత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన డిప్యూటీ తహసీల్దార్



**కరీంనగర్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** కరీంనగర్ జిల్లా లో మరో అవినీతి చేప ఏసిబికి చిక్కింది.ఓ రైతు వద్ద నాల క న్వర్షన్ కోసం పది వెలు డిమాండ్ చేసినా డిప్యూటీ తహసీల్దా ర్ ఆరు వెలు లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టు బడ్డాడు.కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం ఎరడపల్లి గ్రామానికి చెందిన కలకుంట్ల నవీన్ రావు అనే రైతుకు చెందిన రెండు గుంటలు వ్యవసాయ భూమి నాల కన్వర్షన్ కోసం పది రోజుల క్రితం దరఖాస్తు చేశాడు.దీంతో డిప్యూటీ తహసీల్దార్ మల్లేశం పది వేలు లంచం డిమాండ్ చేశాడు.ఆరు వెలు ఇస్తా అని ఒప్పుకున్న నవీన్ రావు ఏసిబి అధికారులను ఆశ్రయించా డు.దీంతో రంగం లో దిగిన ఏసిబి అధికారులు తహసీల్దార్ కార్యాలయంలో ఆరు వెలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

# జిల్లాలో విద్యుత్ మరమ్మత్తుల దృశ్య అంతరాయం

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 28 :** విద్యుత్ వినియోగదారులకు తెలియచేయునది ఏమనగా,విద్యుత్ మరమ్మతుల దృశ్య ఆదివారం ఉదయం 10 గంటల 12 గంటల వరకు ములుగులోని బస్టాండ్ నుండి శివాలయం ప్రాంతంలో,ఫైర్ స్టేషన్, కృష్ణ కాల నీ , కలెక్టర్ ఆఫీస్ మరియు హను మాన్ నగర్ ప్రాంతంలో మరమ్మత్తులు జరు గును. కావున ఆ సమయాల్లో విద్యుత్ అంత రాయం కలుగు ను.అందువలన వినియోగదారులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని ఏఈ కోరారు.



# యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం



- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ 2వ బ్యాచ్ శిక్షణ
- హాజరైన మున్సిపల్ చైర్మన్ నరేందర్ కమిషనర్ వెంకన్న

**రంగారెడ్డి (మన వెలుగు) డిసెంబర్ 28 :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వంతో పాటు ప్రైవేట్ సంస్థలు నైపుణ్యతను ఇస్తే మంచి అవకాశాలు యువతకు లభిస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. శనివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ మున్సిపాలిటీ సమావేశ మందిరం లో మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ 2వ బ్యాచ్ శిక్షణ ప్రారంభోత్సవం కార్యక్రమానికి ఎమ్మె ల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్ కమిషనర్ వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ 2వ బ్యాచ్ కు శిక్షణ అందజేస్తున్నందుకు వారికి అభినందనలు తెలిపారు. చదువుకున్న యువత ఉద్యోగాలు లేకుండా ఉండడానికి సదరు సంస్థ నిర్వాహకులు ఉచిత ంగా శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి మార్గాలు ఉద్యోగాలు ఇస్తుండడం గొప్ప విషయం అని అభినందించారు. ఈ వెసులు బాటు గురించి గ్రామాల్లో తాము కూడా చదువుకున్న యువతీ యువకు లకు సమాచారం తెలియజేస్తామని తద్వారా ఎంతోమంది ఈ ఉపాధి శిక్షణ పొంది లాభపడతారని సూచించారు. ప్రభుత్వ సహకారం కూడా ఈ సంస్థకు ఉంటుం దని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్లినా ఒకప్పుడు పాలమూరుకు చెందిన కార్మి కులు కనిపిస్తారని, సమస్యకు పరి ష్కారం చూపేలా, ఉమ్మడి జిల్లాలో వేలాదిమందికి ఉపాధి కల్పించేలా పారి శ్రామిక వే త్తలు ఉద్యోగ విప్లవానికి నాంది పలకారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక వేలాది ఉద్యోగాలు మొదటి సంవత్సరంలోనే ఇచ్చామని అన్నారు. కొత్త పరిశ్రమల స్థాపన, ఉపాధి కేంద్రాల ఏర్పాటుద్వారానే ఇది సాధ్యమన్నారు.ఇందుకు అను గుణంగా పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు యువతకు సహకారం అందించాలనికోరారు. కొత్తగా పరిశ్ర మలు, పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో నూతన పారిశ్రామిక విధానాన్ని తీసుకువచ్చామని చెప్పారు. ఇదేస్ఫూర్తితో ఈ ప్రాంతంలో పారిశ్రామికవేత్తలతో మాట్లాడి స్థానికులకు కూడా ఉపాధి అవకాశాలు లభించే విధంగా చూస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అనేక సంస్థల ద్వారా యువతకు పలు రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నామని, నిరుద్యోగులు ఉద్యోగ అన్వేష ణలో సమయం వృథా చేయకుండా, ప్రతికుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని చెప్పారు. మైక్రోసాఫ్ట్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో స్నిఫీ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ యువతకు ఇస్తున్న ఈ సదవకాశాన్ని ఉపయోగిం చుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

# ములుగుకు వెళ్లాలంటే గంటల తరబడి నిరీక్షణ



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 28 :** హనుమకొండ బస్టాండ్ నుండి ములుగు జిల్లాలోని పలు ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా తాడ్వాయి, వెంకటాపురం, మంగపేట, వాజేడు లాంటి ప్రాంతాలకు సరిపడా బస్సులు లేకపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. కొన్నేళ్లుగా ఇదే పరిస్థితి ఉందని, అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసిన ఫలితం లేదని అంటున్నారు. బస్సులు పెంచాలని కోరుతున్నారు

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం 60 వేల సీఎం సహాయ నిధి నుండి (సీఎంఆర్ఎఫ్) ని మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి దుండిగల్ మున్సిపాలిటీ, 130,125,126 డివిజన్ల లోని చెందిన వాసులు పి. సుజాత,వెంకమ్మ, క్రిష్ణ , షేక్ నూరిస్సా, శ్రీలత 60 వేల, నరేష్ 40 వేలు, లలిత 47వేల 5 వందలు, మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరు తుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ, సోమన్నా శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.



TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY


## లింగంపల్లి రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని మహిళ శవం



**శేరిలింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 28 :** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్ ఫార్మ్ నంబర్ ఒకటి వద్ద ఓ గుర్తు తెలియని మహిళా శవం సుమారు 45 సంవత్సరాల వయస్సు గల శవం లభ్యమైంది చందానగర్ పోలీసులు స్థానికులను విచారించగ ఆమె గత కొన్ని రోజులుగా లింగంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో బిక్షాటన చేస్తూ రైల్వేస్టేషన్ లో తిరుగుతూ ఉండేదని ఆమె పూర్తి వివరాలు తెలియవని ఆమె అనారోగ్య సమస్యలతో మరణించి ఉండవచ్చని అన్నారు అయితే పై ఫోటో లో ఉన్న మృతురాలి వివరాలు ఎవరి కైనా తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాల్సిందిగా కోరిన చందా నగర్ పోలీసులు.

# సిబ్బంది రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

### - డిఆర్డిఓ విజయలక్ష్మీ

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన రికార్డులను సక్రమంగా నిర్వహించాలని డిఆర్డిఓ విజయలక్ష్మీ సూచించారు. శనివారం తానూర్ మండల కేంద్రములోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో అబ్దుల్ సమద్ అధ్యక్షతన 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. 2023 - 2024 సంవత్సరంలో మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి పనుల యొక్క వివరాలు సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామాల వారీగా నివేదికలను చదివి వినిపించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో చెట్టిన పనులకు వెజ్ పెమెంట్ రూ,70,86,7300, మెటీరియల్ కి రూ, 36,58,232 చెల్లింపులు జరిపారు. ఈ పనులపై



ఎస్ఆర్పి ఆధ్వర్యంలో సోషల్ ఆడిట్ నిర్వహించి డిఆర్పిలు తమ నివేదికను ప్రజా వేదికలో చదివి వినిపించారు. పలు గ్రామాలలో మస్టర్ రోల్స్ పై సంతకాలు లేకుండా చెల్లింపులు జరిగినట్లు డిఆర్పిలు గుర్తించారు. టెక్నికల్ అసిస్టెంట్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.విధి నిర్వహణలో ఆలస్యం జరగకూడదని, పొరపాట్లు పునరావృతం కాకుండా చూసుకోవాలని తెలిపారు. నిర్లక్ష్యంపై రూ,8,627 రికవరీగా,రూ. 4,000 పెనాల్టీగా మొత్తం రూ.12,627 విధించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ మేనేజర్ సుధాకర్, అంబుడ్స్మెంట్ నవీన్, ఎంపీడీఓలు అబ్దుల్ సమద్, శ్రీనివాస్, ఏపీఓ గంగాధర్, ఎంపీవో నసీరోద్దీన్, ఎస్ఆర్పి పాండురంగ్, టిఏలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## 95 లక్షల టాటా ఏఐయూ బీమా చెక్కు పంపిణీ చేసిన ఎంపీ

**- వైరాకు చెందిన లబ్ధిదారురాలికి అందజేత**

**- టాటా సంస్థ సేవలను కొనియాడిన రామసహాయం**




**ఖమ్మం ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 28 :** వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై.. చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అంద జేశారు. జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి.. కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ. 95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి..బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు.ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా..టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. టాటా సంస్థ అంటే ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం, దాతృత్వంలో సాటి లేరని తెలిపారు. టాటా ట్రస్ట్ ద్వారా దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వ హించారని గుర్తు చేశారు. ఇదే నమ్మకాన్ని, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు.

## శాంతి భద్రత విషయంలో కఠినంగా వ్యవహరించాలి

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 28 :** రాబోయే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా పటిష్ట పోలీసు బందోబస్తు, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అన్ని పోలీస్ స్టేషన్ ల పనితీరుపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గడిచిన 12 నెలల్లో పోలీస్ స్టేషన్ల పనితీరు, కేసుల చేదనలో సాధించిన పురోగతిని అంచనా వేసుకుంటూ రానున్న సంవత్సరంలో మరింత దృడ నిశ్చయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరించి కేసుల సంఖ్య తగ్గే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.డీఎస్పీలు, సిఐలు తమ పరిధిలో ఉండే పోలీస్ స్టేషన్ లలో నమోదైన వివిధ రకాల కేసులు స్థితిగతులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ సంబంధిత ఎస్ఐలకు సూచనలు ఇవ్వాలని సూచించారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పటిష్ట బందోబస్తు, పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించడం తో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం గత సంవత్సరం శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీమ్ రావు, డీఎస్పీలు రవీంద్ర కుమార్, రాములు, రంగారెడ్డి, డీసీఆర్బీ, ఎస్బీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, ఆరిఫ్ అలీ ఖాన్, సిఐలు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్, నిరంజన్ రెడ్డి, ఆర్ ఐ కిరణ్ కుమార్, ఎస్సైలు, ఐటీ కోర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలో బాధ్యతతో పనిచేసే వారిని గుర్తించండి



**- పోలింగ్ బూత్ కమిటీ లను సత్వరం పూర్తి చేయండి**

**- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు**

**కరీంనగర్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 28 :** భారతీయ జనతా పార్టీ కోసం బాధ్యతతో పని చేసే వారిని గుర్తిం చాలని, నూతన పార్టీ కమిటీల్లో వారికి సముచిత ప్రాధాన్యం కల్పించాలనే ఆలోచన తో రాష్ట్ర పార్టీ ఉందని, నూతన బూత్ కమిటీల ఏర్పాటును సత్వరం పూర్తి చేయాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. సంఘటన్ పర్వ్ 2024 ప్రోగ్రాంలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు, ఎన్నికల అధికారుల, ఇన్చార్జిల తో ముఖ్య సమావేశం శనివారం రోజున పట్టణంలోని తారక్ హెూటల్లో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా పోలింగ్ బూత్ కమిటీల నిర్మాణం జరగాలన్నారు. ముఖ్యంగా జిల్లావ్యాప్తంగా పార్టీ కోసం పనిచేసేవారి గుర్తించాలన్నారు. మండల, జిల్లా కమిటీల్లో నూతన కమిటీల్లో పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని, అలాంటి వారికి సమచిత స్థానం కల్పించాలనే ఆలోచనతో రాష్ట్ర పార్టీ ఉందన్నారు. ముఖ్యంగా పార్టీ నూతన కమిటీల్లో అన్ని వర్గాలను పరిగణలోకి తీసుకోనున్నారని పేర్కొన్నారు., ఆ దిశగానే పోలింగ్ బూత్ , మండల కమిటీల ఏర్పాటు జరగాలన్నారు. ఇట్టి సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు భాసత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్, రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు, జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవరెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, గుర్రాల వెంకటరెడ్డి లతోపాటు ఎన్నికల పరిశీలకులు ఇన్చార్జులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## డబ్బుల కోసం దాడి ఒకరి పరిస్థితి విషమం



**గద్వాల్ (మన వెలుగు) డిసెంబర్ 28 :** తమకు రావాల్సిన డబ్బులు ఇవ్వలేదని పలుమార్లు ఇరు కుటుంబాల మధ్య వాగ్వివాదం జరిగింది. తాజాగా శుక్రవారం రాత్రి ఒక కుటుంబం పై మరొక కుటుంబం దాడి చేసింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి తీవ్ర గాయాలు అవడంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఒక మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్టు వైద్యులు తెలిపారు.వివరాల్లోకెళితే మల్దకల్ మండలం పావనంపల్లి గ్రామంలోని ఒకే వర్గానికి చెందిన రెండు కుటుంబాల మధ్య వారికి రావాల్సిన డబ్బుల కోసం గత మూడు సంవత్సరాల క్రితం నుంచి గొడవలు నడుస్తూ వచ్చాయి. గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తికి తిమ్మప్ప అనేవ్యక్తి మూడు సంవత్సరాల క్రితం ట్రాక్టర్ పొలం దున్నిన డబ్బులు 15 వేల రూపాయలు ఇవ్వాలి. అయితే తిమ్మప్ప చనిపోవడంతో భార్య జములమ్మ (36)ను అడుగుతూ వచ్చారు ట్రాక్టర్ ఓనర్ రాజు. ఈ క్రమంలోనే ఇరు కుటుంబాల మధ్య గొడవ జరిగి ఒక కుటుంబానికి చెందిన రాజు (42), ఆంజనేయులు (34), లక్ష్మన్న(30), బీసన్న(27), శివ(17) అనే నలుగురు మరో కుటుంబం పై దాడి చేయడంతో సరోజమ్మ(65), జములమ్మ(36), పరుశురాముడు (35)లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో సరోజమ్మ పరిస్థితి విష మంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటన పై ఇంకా బాధితులు ఫిర్యాదు చేయలేదని, ఫిర్యాదు అందితే కేసు నమోదు చేసుకొని విచారణ చేపడతామని గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ తెలిపారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 28 :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పో షణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని జగిత్యాల డివిజన్ ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ పి.మధుసూదన్ హెచ్చరించారు.శనివారం ఆర్డీవో ఛాంబర్లో వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద నమోదు అయిన కేసుల్లో కొడుకులు, కోడళ్ళు,కూతుర్లు ఆర్డీవో ట్రిబ్యునల్ కోర్టు ముందు విచార ణకు హాజరయ్యారు.విచారణల్లో బుగ్గారం మండలం బుగ్గారం గ్రామానికి చెందిన కళ్లెం చిన్నన్న ,గొల్లపల్లి మండలం రాఘవపట్టణం గ్రామానికి చెందిన బోయపోతు రాజయ్య, జగిత్యాల పట్టణంకు చెందిన ఈశ్లేందుల భాగ్యమ్మ,జగిత్యాల అర్బన్ మండలం దరూర్ గ్రామానికి చెందిన మారవేణి గంగవ్వల ఫిర్యాదులపై వారి కొడుకులను, కూతుర్లను,కోడళ్లను ఆర్డీవో విచారించారు. తమ కుమారులనుంచి పోషణ,వైద్య ఖర్చులు ఇప్పించాలనే కేసుల్లో ఆవృద్ధుల తరపున సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తన వాదనలు ఆర్డీవోకు వినిపిం చారు. కొడుకులు,కోడళ్ళకు, ఆర్డీవో కౌన్సెలింగ్ చేశారు.అనంతరం ఆర్డీవో ఫిర్యాదుదారుల, కొడుకుల,కోడళ్ల, కూతుర్ల, వాంగ్మూలం లను విని సాక్ష్యాధారాలను పరిశీలించారు.అనంతరం సంరక్షణ చట్టం 2007 సెక్షన్ 24 ప్రకారం వృద్ధు లైన తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తు వేధింపులకు గురిచేస్తున్న వారికి,నోటీసులు ఇచ్చినా హాజరు కాని వారికి ,తీర్పులు పాటించని వారికి 6 నెలల వరకు జైలు శిక్ష తో పాటు జరిమాన విధించే వీలుందని కొడుకుల ను,కోడళ్లను ,కూతుర్లను , హెచ్చరిస్తూ తల్లిదండ్రుల పోషణకు,సంరక్షణకు ఆర్డీవో ఆదేశించారు. ఈ విచారణలో ఆర్డీవో కార్యాల య ఏవో.తఫజుల్ హుస్సేన్,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కౌన్సెలింగ్ ప్రతినిధులు వెల్ముల ప్రకాష్ రావు, గౌరిశెట్టి విశ్వనాథం,సీనియర్ సహాయకురాలు పద్మజ, ఎఫ్.ఆర్.ఓ.కొండయ్య తదితరులున్నారు.